# యాక్టు ద్వారా ఇంటర్‌నెట్ సేవలు

**విశాఖ, ఏప్రిల్ 28 (కెఎన్ఎన్) :** ఫైబర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఇంటర్‌నెట్ సేవలను అందిస్తున్నట్లు ఏసీటీ గ్రూప్ సీఈవో బాలామల్లాడి తెలిపారు. మంగళవారం స్థానిక హోటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దకే ఇంటర్‌నెట్ సేవలందించే పెద్ద సంస్థగా నాన్‌టెలికో ఎదుగుతుందన్నారు. ఏసీటీ ఇంటర్‌నెట్ సేవలను 30 వేలు చందాదారుల నుంచి 6.5 లక్షల చందాదారులను కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో నాలుగో పట్టణంగా ఇంటర్‌నెట్ సేవలందిస్తున్నారన్నారు. గ్రూపు స్థాయిలో ఏడవ పట్టణంగా వైజాగ్ ఉందన్నారు. ఎంఎస్‌వోగా ఉంటూనే ఏసీటీ ఫైబర్ నెట్ ప్రారంభించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంటి ముందుకే తీసుకువస్తున్నామన్నారు. నెలకు 459 రూపాయలకే ఐదు ఎంబీపీఎస్ వేగంతో ఇంటర్‌నెట్ సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఏసీటీ బిజినెస్ పార్ట్నర్ వి.జానకీ రామరాజు మాట్లాడుతూ ఎంఎస్‌వోగా కేబుల్ ఇండస్ట్రీలో ఉంటూనే ఏసీటీ ఇంటర్‌నెట్ మార్కెటింగ్‌లో తాము భాగస్వాములయ్యామన్నారు. అత్యున్నతమైన డౌన్‌లోడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. టీటీఎల్ మీడియా నుంచి ప్రింట్, డిజిటల్ మీడియాను కవర్ చేస్తూ హైజెనిబుల్ ఏటీఎల్ ప్రచారం ద్వారా విశాఖనగరమంతా ఏసీటీ ఫైబర్ నెట్‌ను విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. ఏసీటీ ద్వారా ట్రిపుల్ ప్లే సేవలను అందిస్తుందన్నారు. ఒక మిలియన్ కంటే ఎక్కువ గల వినియోగదారులను బ్రాడ్‌బాండ్, డిజిటల్ టీవీ, ఐపీటీవీ విభాగాల్లో అత్యంత విలువైన సేవలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీటీ ఎండీ సుందరరాజు తదితరులు పాల్గొన్నారు.